వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 08 అక్టోబర్ 2022

భారీ వర్షంతో నీట మునిగిన పంటలు

దువ్వూరు, అక్టోబరు 7, ప్రభాతవార్త:

మండల పరిధిలో భారీ వర్షం కురవ డంతో పలు రకాల పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి. అధికారుల నివేదిక మేరకు మండల పరిధిలో గురువారం రాత్రి 139.8 మి.మీ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. అలాగే ముందు రోజు 16.8 మి.మీ వర్షపాతం నమోదందన్నారు. మొత్తం పైన 2 రోజులు కలిపి 156 మి.మీ వర్షపాతం నమోదు కావడంతో మండలంలోని వివిధ వంకలు, వాగులు ఉధృతంగా ప్రవహించాయి. దీంతో రైతులు సాగు చేసిన పలు రకాల పంటలు నీట మునిగాయి. మండలంలోని మూడిండ్లపల్లె, చిన్నసింగన పల్లె, నీలాపురం, మదిరేపల్లె, దువ్వూరు, గుడిపాడు గ్రామాల్లో ఎక్కువ గా కేపీ ఉల్లి, మినుము, జొన్న, మొక్కజొన్న వంటి పంటలు దెబ్బతిన్నాయి అక్టోబరు నెలలో రికార్డు స్థాయిలో వర్షం రావడంతో ఈ పంటలు దెబ్బతిన్నట్లు రైతులు వాపో తున్నారు. వంకలకు ఎక్కువగా నీరు రావడంతో వంకలకు ఇరు వైపులా ఉన్న వరి పంట కూడా దెబ్బతింది. దువ్వూరు, చింతకుంట చెరువులు పూర్తిగా నిండి అలుగు పారుతున్నాయి. దువ్వూరు చెరువు అలుగు ప్రవహించడంతో వంక ఉధృతంగా ప్రవహించి వరి పంటను దెబ్బతీసింది.

పోలింగ్ బూతులపై అభ్యంతరాలు ఉంటే తెలపండి
ఆర్డీఓ ఎంఎస్.మురళి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

ఎన్నికల పోలింగ్ బూతుల ఏర్పాట్లపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తెలపాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. శుక్రవారం సబ్‌క లెక్టరేట్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో ఎన్నికల పోలింగ్ బూతులకు సం బంధించి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యా ర్థంగా లేని పోలింగ్ బూతులు ఉంటే వాటిని వెం టనే సౌకర్యార్థగా మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ బూతుల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ఎవరూ పోలింగ్ బూతుల కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే ఏర్పాట్లకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల మార్పులు చేర్పులపై అభ్యంతరాలను తెలపండి
రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

జిల్లాలో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, మార్పులు చేర్పులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఎలాంటి సంకోచం లేకుండా నిరభ్యంతరంగా తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేసారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్.ఎస్.ఆర్) - 2023 అమలుపై జిల్లాలోని అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మే రకు ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్. ఎస్.ఆర్) - 2023 ప్రకారం.. 01-01- 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడిని ఓటరు జాబితాలో చేర్చుటకు చర్యలు చేపట్టడం జరు గుతోందన్నారు. అందుకోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో రేషనలైజేషన్ ప్రక్రియను ముమ్మరం చేస్తున్నట్లు తెలి పారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లను సంబందిత తహసిల్దార్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు తనికీ చేసి పోలింగ్ స్టేషన్ల పేర్లు మార్చుటం గానీ లేదా అవ సరమైన చోట్ల శిథిలావస్థలో ఉన్న పోలింగ్ స్టేషన్ల భవ నాలను మార్చుటకు గానీ ప్రతిపాదనలు తెలియ జేయాలన్నారు. అలాగే ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల పరిమితి సంఖ్య 1500 మందికి మించితే.. పునర్విభజన చేసి అదనపు పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు గానీ.. సమీపంలోని పోలింగ్ స్టేషన్లకు ఓటర్లను బదలాయించడం గానీ ఎలాక్టోరల్ రిజిస్ట్రేషన్ అధి కారుల ద్వారా అందిన ప్రతిపాదనలు, అభ్యంతరాలను పరిశీలించి.. రాజకీయ పార్టీ ప్రతినిధుల ముందు చదివి వినిపించి, వారి నుండి కూడా అభిప్రాయాలను, ప్రతిపాదనలను, అభ్యంతరాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

నకిలీ ఓట్లను అరికట్టడం, బోగస్ ఓటర్ ఐడీలను ఏరివేస్తూ పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొం దించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర కసరత్తులు చేస్తున్నాయన్నారు. ఈ క్రమంలోనే ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రి య ద్వారా.. ఓటర్లు తమ పేర్లలో, కుటుంబ సభ్యుల పేర్లలో, వయస్సులో, చిరునామాలో తేడాలు ఉంటే సరి చేసుకోవాలని ఈ అవకాశాన్ని జిల్లాలోని ఓటర్లు వినియోగించుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో రామ్మోహన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శివారెడ్డి, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు సతీష్ చంద్ర (బీజేపీ), కాంగ్రెస్, గాలి చంద్ర (సీపీఐ), పి.చంద్ర శేఖర్ రెడ్డి(సీపీఐఎం), డా. బి. వర కుమార్ (బీఎస్పీ), హరిప్రసాద్ (తెదేపా), నీలి శ్రీనివాసరావు (ఐఎన్ సి) తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 15లోగా ప్రారంభం కానీ ఇళ్లను త్వరితగతిన బిబిఎల్ స్థాయికి తీసుకురావాలి
డిసెంబర్ 21లోగా ఆర్‌సి దశలో ఉన్న ఇళ్లన్ని పూర్తి చేయాలి
పిఎంఏవై గ్రామీణ క్రింద మంజూరై ప్రారంభంకాని ఇళ్లను వెంటనే ప్రారంభించాలి
జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండల అధికారులతో వీసీ ద్వారా సమీక్ష చేసిన కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

జిల్లాలో ఇంకను ప్రారంభం కాని ఇళ్లను అక్టోబర్ 15 లోగా యుద్ధప్రాతిపదికన బిబీఎల్ స్థాయికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్లులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీవీడియో కాన్ఫ రెన్స్ హాలు నుండి నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగ నన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సచివాలయ హౌసింగ్ ఇంజి నీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడిఓలు, తాసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, ఆర్డీఓలతో కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పేద వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు కృషి చేస్తోంది. ప్రతి పేద వారి ఇంటి కల నెరవేరేలా లక్ష్యాలను సాధించేందుకు అధికారులు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. జిల్లాలో 73,069 ఇళ్లు మంజూరు కాగా ఇందులో ఇంకను 12 వేలకు పైగా ఇంటి నిర్మాణాలు ఇంకను ప్రారంభం కాలేదు. అక్టోబర్ 15లోగా వాటన్నిటినీ తప్పని సరిగా బిబిఎల్ స్థాయికి తీసుకు రావాలని సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. రాయచోటి, రాజంపేట నియోజకవర్గాలలో కొన్ని మండలాలు లక్ష్య సాధనలో వెనకబడి ఉన్నాయి. అనుకున్న స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరగడం లేదని, వచ్చే వారం నాటికి ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలన్నారు. వారం వారీ గా కేటాయించిన లక్ష్యంలో ప్రగతి సాధించని సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఎంపిడిఓలపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మండలంలో సచివాలయం వారీగా ప్రారంభం గాని ఇళ్ల నిర్మాణాలపై ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రగతి పై సమీక్ష చేసి లక్ష్యాన్ని సాధిం చాలన్నారు. పిఎంఏవై గ్రామీన్ క్రింద మంజూరై ప్రారంభం కాని ఇళ్ల ను కూడా వెంటనే ప్రారంభించాలని చెప్పారు. అలాగే రాబోయే రెండు నెలలలో ఆర్ఎల్ స్థా యిలో ఉన్నవి ఆర్సి స్థాయికి, ఆర్సి స్థాయిలో ఉన్నవాటిని తుది దశకు తీసుకురా వాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 21లోగా ఆర్‌సి దశలో ఉన్న ఇండ్లన్నీ తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 560 పిఎంఎఫ్ఎస్ కోడ్ ఫెయి ల్యూర్ పేమెంట్స్ ఉన్నాయి. వాటిని పరిష్కరిస్తే దాదాపు నాలుగు కోట్ల నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయి. ఈ అంశంపై సంబంధిత డీఈ ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎక్కడై నా గ్రామాలలో సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవడానికి ముందుకు వచ్చే లబ్ధిదారు లకు అర్హతలను పరిశీలించి అర్హులైన వారు ఇంటిని ప్రారంభించుకునేలా కొత్త డిపి ఆర్ మంజూరు చేయాలని సూచించారు. లక్ష్యసా ధనలో, విధుల నిర్వహణలో సహ కరించని వారిపై నివేదిక పంపాలని ఎంపీడీఓలకు సూచించారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులంతా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓలు పునాది స్థాయిలో ఉన్న ఇళ్లనీ రూఫ్ లెవెల్‌కు, ఆర్ఎఫ్ నుంచి ఆర్ఎల్, ఆర్సి స్థాయి కి వచ్చేలా సచివాలయం వారీగా రివ్యూచేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబం ధించి సాంకేతికపరమైన సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కార చర్య లు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించే తగు సూ చనలు జారీ చేశారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ పిడి శివయ్య, ఆర్డిఓలు రంగస్వామి, కోదండరామి ండ్డి, మురళి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు హౌసింగ్ డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల కళ్ళుకప్పి మట్టి తరలింపు
విఆర్వోలపై అనుమానాలు! అబ్బుసాహెబ్‌పేటలో మట్టి తరలింపు
విఆర్వోను హెచ్చరించిన ఆర్డీవో

బద్వేలు, అక్టోబరు 07 ప్రభాతవార్త :

పట్టణంలో మట్టి తరలింపుపై ఆంక్షలు విధించిన ఆర్డీవో వెంకటరమణ ఆదేశాలను క్రిందిస్థాయి సిబ్బంది బేఖాతరు చేసినట్లు కనపడుతుంది. సెలవు దినం వచ్చిందంటే పక్కా ప్రణాళిక ప్రకారం రెవిన్యూ స్థాయిలో క్రిందిస్థాయి సిబ్బందితో కుమ్మక్కై రాత్రి సమయంలో మట్టి తరలింపు యధేచ్ఛగా జరుగుతున్నట్లు స్ప ష్టంగా కనపడుతుంది. గత వారంలో ఇష్టానుసారంగా మట్టి తరలింపు జరి గినపుడు ఆర్డీవో ప్రత్యేక దృష్టి పెట్టడంతో తరలింపు నిలిపివేశారు. ముఖ్యంగా నాయకులు ప్రత్యేక శ్రద్ధతో మట్టిని తరలించేందుకు శ్రీకారం చుట్టారు. విఆర్వోలకు మామూళ్ళు ఇచ్చి మట్టి తరలిస్తున్నట్లు అక్కడక్కడా వార్తలు వినపడుతున్నాయి. ఇందులో భాగంగా అబ్బుసాహెబ్‌పేటలో సెలవు దినాలలో మట్టి తరలించే విష యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై ఆర్డీవో సదరు విఆర్వోను హెచ్చరించడమేగాక మందలించినట్లు సమాచారం. విఆర్వోకు తెలియకుండా మట్టి తరలించారని చెప్పినప్పటికీ దానిలో వాస్తవం లేనట్లు కనపడింది. విఆర్వోల పరిధి లో ఉండే హద్దుల్లో ఎక్కడ చీమ చిటుక్కుమన్నా తెలిసే విధంగా బద్వేలు, గోపవ రం విఆర్వోలు వ్యవహరిస్తున్నారన్న సమాచారం ప్రతి ఒక్కరికీ తెలిసిందే. ఈ మ ధ్య కాలంలో బద్వేలు పరిధిలోనే ఎక్కువగా మట్టి తరలించిన విషయం విధితమే. బేస్‌మటం మీద రాయి తీసినా, వేసినా విఆర్వోలకు సమాచారం పోతున్న విష యం తెలిసిందే. అలాంటిది పట్ట పగలు, రాత్రుళ్ళు వందల ట్రాక్టర్ల మట్టి తరలి స్తున్నారంటే విఆర్వోలకు తెలియకుండా పోవడం సాధ్యమయ్యే పనికాదు. కానీ ఇది పై స్థాయి అధికారుల వరకు సమాచారం వెళ్ళకపోవడం, ఒకవేళ తెలిసినా అధికారులు మట్టి తరలించే వాహనాలను సీజ్ చేసినప్పటికీ ఏమీ తెలియనట్లుగా క్రిందిస్థాయి సిబ్బంది వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. నిత్యం అధికారులు ఇలాంటి వాటిపై దృష్టి పెట్టడం సాధ్యమయ్యే పనికాదు. వారి విధుల్లో ఎన్నో పనులు ఉన్నందున వాటిలో నిమగ్నమయ్యే తరుణాన్ని గమనించిన క్రిందిస్థాయి సిబ్బంది తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నట్లు కనపడుతుంది. దీనికి తోడు సచివాలయ సిబ్బంది కూడా జత కడుతున్నట్లు అక్కడక్కడా చర్చించుకుంటున్నట్లు సమా చారం. వీరి సమన్వయంగా మట్టి తరలింపు, నిర్మాణాలు జరగడమేగాక, మామూ ళ్ళు కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఆర్డీవో వీటన్నిటిపై ప్రత్యేక దృష్టి పెట్ట డంతో ఈ వారంలో ఎక్కువ సెలవు దినాలు ఉన్నప్పటికీ మట్టి తరలింపు ఎక్కడా జరగలేదు. ఎక్కడ ఏమి జరిగినా ఆర్డీవో తెలుసుకునే విధంగా సమాచారాన్ని సేక రిస్తుండడంతో మట్టి తరలించే నాయకులు, వ్యక్తులు జాగ్రత్త పడుతున్నట్లు సమా చారం. విఆర్వోలు కూడా వెనకడుగు వేసినట్లు తెలిసింది.

రైతన్నలూ అభివృద్ధికి సహకరించండి
నిబంధనల ప్రకారమే నగదు జమ : జెసి షమీమ్ అన్సారియా

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ షమీమ్ అన్సారియా

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త

కడప నుండి రేణిగుంట వరకు జరగనున్న హైవే రహదారి పనులకు రైతుల భూములను నిబంధనలు ప్రకారమే నగదును జమ చేస్తామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ షమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం స్థానిక తహశిల్దారు సమావేశ మందిరంలో కోడూరు మండలానికి చెందిన భూములు కలిగిన రైతన్నలతో ప్రత్యక్ష సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ హైవేరోడ్డు అభివృద్ధికి రైతన్నలు సహకరించి వారి వారి భూములను సంబంధిత అధికారులకు అప్పజెప్పే విధంగా రైతన్నలు సహకరించాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం డికెటికి, పట్టాదారుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రైతన్నల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఆమె అన్నారు. ప్రభుత్వం అన్నివిధాలుగా రైతులకు సేవ చేసేవిధంగా వారికి నగదును జమ చేసే చర్యలు త్వరలోనే చేపడతామని అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగట్టుపోడు, కె.బుడుగుంటపల్లె, శెట్టిగుంట, ఉప్పరపల్లె, కుక్కలదొడ్డి ప్రాంతాల్లోని భూములు కలిగి ఉన్న రైతులకు నగదును వారి ఖాతాల్లో వేస్తామని అన్నారు. ఇందులో ఎటువంటి అపోహలకు తావులేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారమే చర్యలు చేపడతామని అందుకు భూములు కలిగిన రైతులు తప్పక అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. అన్నారు. అదేవిధంగా రైతుల అభిప్రాయ సేకరణ చేసిన సందర్భంలో కొంతమంది రైతులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా భూములను ఎంతో సాగుతో పంటలు పండించామని, తక్కువ ధరలకు భూములను ఇవ్వాలంటే ఎన్నో ఇబ్బందులు ఉన్నాయని జాయింట్ కలెక్టర్‌తో రైతుల అభిప్రాయాలను సూచాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, రైల్వేకోడూరు తహశిల్దారు రామ్మోహన్, డిటి అమరేశ్వరి, ఆర్ఐ హేమంత్‌తో పాటు సూరపురాజుపల్లె, విపిఆర్‌కండ్రిక, మైసూరువారిపల్లె తదితర ప్రాంతాలకు చెందిన వ్యవసాయ భూములు కలిగిన రైతులు పాల్గొన్నారు.

కేటాయించిన గ్రీన్ జోన్లలో మాత్రమే వీధి విక్రయదారులు వ్యాపారాలు నిర్వహించాలి
కమిషనర్, వీధి విక్రయదారుల కమిటీ ఛైర్మన్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

కడప కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే ప్రకటించబడిన వీధి విక్రయదారుల విధానం అమలులో భాగంగా వీధి విక్రయ దారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, కేటాయించిన జోన్‌లలోనే వ్యాపారాలు నిర్వహించుకునేలా చూడాలని సంబంధిత అధికారులకు కమిషనర్, వీధి విక్రయదారుల కమిటీ ఛైర్మన్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ సూచనలు ఇచ్చారు. శుక్రవారం కడప కార్పొరేషన్ కమిషనర్ చాంబర్‌లో వీధి విక్రయదారుల పట్టణ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా మానేసి, వాటి స్థానంలో ప్లాస్టిక్ రహిత సంచులు, ఇతర వస్తువులు వాడేలా వీధి విక్రయదారులకు అవగాహన కల్పించాలని మెప్మా పట్టణ సమాఖ్య సభ్యులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలను, పౌర సమా జ సభ్యులను, కార్మిక సంఘాలను పాల్గొనేలా చూడాల్సిందిగా కోరారు. గ్రీన్ జోన్లుగా ప్రకటించిన ప్రాంతాల్లోనే వీధి వ్యాపారాలు జరిగేలా చూడాలన్నారు. వీధుల్లో రద్దీ వాతావరణం తగ్గించి పౌరులకు అసౌకర్యం కలగకుండా చూడాలని పట్టణ ప్రణాళిక విభాగ అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, ఈఈ ప్రభాకర్ నాయుడు, ఎంహెచ్ఓ ప్రశాంత్ వర్ధన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అక్కిం మయూరి, పట్టణ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసులు, సిటీ మిషన్ మేనేజర్లు హరి ప్రసాద్‌రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలి
లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలి
- అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు.
చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు (ఫైల్‌ఫోటో)

బద్వేలు అర్బన్, అక్టోబరు 07 ప్రభాతవార్త :

ఇటీవల సైబర్ నేరగాళ్ళు అనేక రకాల చోరీలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరగాళ్ళ పట్ల తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు సరికొత్త మోసాలకు తెగబడుతున్నారని, ఇటువంటి పరిస్థితులలో ప్రజ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తుల బలహీనతలను, ఆశలనే పెట్టుబడిగా పెట్టి మహిళల పేరుతో జరుగుతున్న హనీట్రాప్ సైబర్ మోసాలు ఎక్కువగా జరు గుతున్నాయని, వాట్సాప్‌లో, ఫేస్‌బుక్‌లో వీడియో కాల్ చేస్తూ అవతలి వ్యక్తి వీడియో కాల్ అటెండ్ చేయగానే స్క్రీన్ పై పోర్న్ వీడియోలు, లేదంటే నగ్న దృశ్యాలు పంపిస్తూ చూస్తున్నంత సేపు స్క్రీన్ రికార్డ్ గానీ, స్క్రీన్ షాట్ గానీ చేసి కాల్ కట్ చేసిన తరువాత మరళా అదే వ్యక్తికి రికార్డింగ్ పంపించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. తాము మోసపోయామనే విషయాన్ని ఎవరికైనా చెప్పుకుంటే పరువు పోతుందని భావించే కొందరు ప్రాణాలు వదిలేస్తున్నారన్నా రు. మరి కొందరు డబ్బులు, పరువు రెండూ (మిగతా IVవ పేజీలో)

పేద ప్రజల ఆభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
ఎమ్మేల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి

సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మేల్యే మేడా

ఒంటిమిట్టఆక్టోబర్7ప్రభాతవార్త:

పేద ప్రజల ఆభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమనిరాజ ంపేట ఎమ్మేల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యలయంలో వైఎస్ఆర్ చేయూతచెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రభుత్వం ఆన్ని వర్గాలకు సంక్షేమం,ఆభివృద్ధి దృష్టిలో ఉంచుకోని పేద నిరుపేదలకునవరత్నాలుద్వారా ఆనేక సంక్షేమ కార్యక్ర మాలను ఆమలు చేస్తోందన్నారు. మహళల సమగ్ర ఆభివృద్ధి ఎజెండా, ఆర్థిక సాదికారత లో బాగంగా ప్రభుత్వం నవరత్నాలులో బాగంగా వైయస్ఆర్ చేయూత పేరుతో కోత్త పథకాన్నిప్రవేశ పెట్టిందన్నారు.వైయస్ఆర్ చేయూతమూడవ విడతలో మం డలంలోని 1526 మందికి 2కోట్లు86 లక్షలరూపాయలు, సిద్దవటం మండలం లోని 1754మందికి 3కోట్లా28లక్షలు మహిళల ఖాతాలో జయ చేయడం జరిగిందన్నారు.45 నుండి60 సంవత్సరాల వయస్సుగల బిసి,యస్సి,ఎస్టి మరియు మైనారిటి వర్గాలకు చెందిన మహిళలకునాలుగు దఫాలలో 75వేలు ఆర్థిక సహాయం ఆందించడానికి ఒక ప్రత్యేక సంక్షేమకార్యక్రమే వైయస్ఆర్ చేయూత, సుమారు ఒక లక్ష మంది మహిళాలబ్దిదారులకు కుటుంబ స్థాయిలో మెరుగైన జీవనోపాదులను ఆందిపుచ్చుకునేవిధంగా ఆవకాశాలను కల్పించడం, సంపద సృష్టి ఆదాయ ఆభివృద్ధి కార్యమ్రాల ద్వారా సుస్థిరమైన జీవనోపాది కల్పించడమే లక్ష్యమన్నారు.ఆనంతరం మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జనార్ధన్‌రెడ్డి,రాష్ట్ర డైరక్టర్‌లు ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి ,సిద్దవటం జెడ్‌పిటిసి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మి నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, ఒంటిమిట్ట ఎపియం నాగార్జుననాయుడు, సిద్దవటం ఎపియం వెంకటేష్,నాయకులు, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టు బాధితుల పట్ల ఇంత దారుణమా?
హైకోర్టు న్యాయమూర్తికి గోడు విలపించిన బాధితులు
ప్రభుత్వ నివేదికకు వాస్తవ పరిస్థితికి భిన్నం
హైకోర్టు న్యాయవాది రాజగోపాల్

రాజంపేట అర్బన్, అక్టోబరు 7 ప్రభాతవార్త

అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయిన వరద బాధితుల పట్ల ప్రభుత్వ వైఖరి దారుణంగా ఉంది. ఇళ్లు కట్టుకొంటామంటే ఇంకా అనుమతి రాలేదంటున్నారు. కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టి నిలిపివేశారు. ఇసుక మేటలు ఇంకా పూర్తిగా తొలగించలేదు. యేడాది అవుతున్నా తమ పరిస్థితి ఇంకా దారుణంగా ఉందంటూ బాధితులు హైకోర్టు న్యాయవాది రాజగోపాల్‌కు వివరించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోవడం వల్ల సర్వస్వం కోల్పోయిన బాధితుల పక్షాన వేసిన పిల్‌పై కేసు వాదిస్తున్న హైకోర్టు న్యాయవాది రాజగోపాల్ శుక్రవారం అన్నమయ్య ప్రాజెక్టును పరిశీలించారు. పులపత్తూరు, మందపల్లె తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో, మహిళలతో, ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత గ్రామాలకు చేసినామని చెబుతున్న విధంగా క్షేత్రస్థాయిలో లేదని వివరించారు. ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన నివేదికకు వాస్తవ పరిస్థితులను చూస్తున్నప్పుడు కనిపించే క్షేత్రస్థాయి పరిస్థితికి పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. ఈనెలలో కోర్టులో కేసు విచారణకు రానుందని, క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలుసుకొనేందుకే పిటిషనర్ రమేష్‌నాయుడుతో కలిసి వచ్చామన్నారు. బాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, సీనియర్ నేత పి.నాగేశ్వరరావు, పట్టుపోగుల ఆదినారాయణ, వై.సురేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

లారీ-ఆటో ఢీ : - వ్యక్తి మృతి

రామాపురం, అక్టోబర్ 7ప్రభాతవార్త:

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండల పరిధిలోని ఉన్న భారత్ పెట్రోల్ బంక్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో, లారీ ఢీకొని ఆటో డ్రైవర్ సుధాకర్ (38) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండ

ఎపియుఎస్‌కు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం

గాలివీడు, అక్టోబర్ 7ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం రావడం చాలా సంతోషకరమైనదని ఎపియుఎస్ జిల్లా కోశాధికారి రామేశ్వర్, గాలివీడు మండల కన్వీనర్ నరేంద్రనాయక్, కో-కన్వీనర్ శ్రీనివాసులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తామని, వారి అభివృద్ధికి శాయ శక్తులా కృషి చేయడానికి ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. తమ పట్ల మరింత బరువు, బాధ్యతలు పెరిగాయని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయు లందరూ స్వీట్లు తినిపించుకున్నారు.

అధిక రేట్లకు ఎరువులను అమ్మితే చర్యలు

గాలివీడు, అక్టోబర్ 7ప్రభాతవార్త:

మండలంలోని ఎరువుల దుకాణాదారులు ఎవరైనా ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఎక్కువ రేట్లకు అమ్మితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు షాపును సీజ్ చేస్తామని కడపకు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఉమా మహేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధి కారులు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మహమ్మద్ అనాజ్ ఎరువుల దుకాణం వారు యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50 పైసలు కాగా ఆయన రూ.300 అమ్ముతున్నాడని, రైతులకు ప్రభుత్వం నిర్ణ యించిన ధర కన్నా ఎక్కువగా యూరియాను అమ్ముతుండడాన్ని తాము ప్రత్యక్షంగా పట్టుకున్నామని అందులో ఉన్న యూరియా మొత్తాన్ని సీజ్ చేసి 6ఎ కింద కేసు నమోదు చేసి జెసి కోర్టుకు పంపామని పేర్కొన్నారు. అలాగే మన్వీత ఫెస్టి సైడ్స్ దుకాణాన్ని కూడా తనిఖీ చేశామని నిల్వ ఉన్న కొన్ని రకాల పురుగుల మందులను పట్టుకొన్నామని పేర్కొన్నారు. ఎవరైనా ఎరువులను కృత్రిమ కొరత సృష్టించిన నకిలీ మందులను అమ్మిన వారిపై చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో భాష బాలగంగాధర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి రామాంజనేయాచారిలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు ప్రధానం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏదైనా డిగ్రీ పొందిన వారిచే ఓటు నమోదు చేయించడమే ప్రధానమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎగ్జిక్యూటివ్ హెల్త్ క్లబ్లో ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రజాప్రతినిధులతో ఓటు నమోదు ప్రక్రియ అవగాహన కార్య క్రమంలో ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర పార్టీ పార్టీ ఆదేశాల మేరకు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి యువకుడు వెన్నపూస రవీంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారన్నారు. మన అభ్యర్థిని గెలిపించేందుకు ఓటు నమోదు ప్రక్రియ ప్రాధాన్యత ఉందన్నారు మొత్తం 38 నియోజకవర్గాలలో ఓటు నమోదు ప్రక్రియలో గాని మెజారిటీ సాధించడంలో గాని ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచేల కృషి చేయాలని సూచించారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు పెద్దపీట వేచారని ఒకే నోటిఫికేషన్తో లక్షా నలభై రెండు వేల ఉద్యోగాలను కల్పించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు ప్రక్రియ వేగవంతం చేసి అధిక ఓట్లను నమోదు చేయిం చాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆశీస్సులతో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఆప్కాబ్ చైర్పర్సన్ మల్లెల ఝాన్సీ. వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షులు కోనేటి సునంద, సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, వరికుటి ఓబులరెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు కౌన్సిలర్లు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

10వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు వార్డులోని సచివాలయాన్ని సందర్శించి సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన ప్రజల అభిప్రాయం ఎలా ఉందని సచివాలయ సిబ్బందిని వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి, ఇర్ఫాన్ భాష. కమల్ భాష. జిలాని, సత్యం, షేక్ కమల్ భాష. మాజీ కౌన్సిలర్ కాకర్ల స్వర్ణలత, బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజని, వైసిపి నాయకులు దేసు రామ్మోహన్ రెడ్డి, ఆచారి కాలనీ శివారెడ్డి డీలర్ ఆంజనేయులు రాయపరెడ్డి కంభం పాములేటి, రాగా నరసింహారావు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏపీఎన్ఆర్టీఎస్ భారత రాయబార కార్యాలయం

సహకారంతో స్వస్థలానికి చేరిన ఈశ్వరయ్య

కడప కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

ఏపీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ఛైర్మన్ వెంకట్ మేడపాటి ఆధ్వర్యంలో ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తోందని ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ బి.హెచ్.ఇలియాస్ తెలిపారు. ప్రతి దేశంలో ఏపీ ఎన్ఆర్టీఎస్ కోఆర్డినేటర్లు నియమించడం జరిగిందన్నారు. జీవనోపాధి కోసం గత 3 సంవత్సరాల క్రితం ఈశ్వరయ్య కువైట్‌కు వెళ్లడం జరిగింది. ఏజెంట్ చేతిలో మోసపోయాడని, సరైన పని దొరకక ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. అకామా లేని కారణంగా స్వదేశానికి వెళ్లేందుకు ఏపీఎన్ ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డి నేటర్ నాయిని మహేశ్వరరెడ్డిని కువైట్‌లో సంప్రదించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించి కువైట్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి సంబంధిత పేపర్ వర్కు పనులన్నీ పూర్తి చేశారని తెలిపారు. బాధితుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ తనకు సహకారాలు అందించిన ఏపీఎన్ఆర్టీఎస్ రీజ నల్ కోఆర్డినేటర్ నాయిని మహేశ్వరరెడ్డి, కువైట్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులకు, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, వైసీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, ఏపీ ఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో దినేష్ కుమార్, డైరెక్టర్ బి.హెచ్. ఇలియాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, మన్నూర్ చంద్రశేఖర్ రెడ్డి, సురేష్‌రెడ్డి, అబుతురాబ్, మణి పాల్గొన్నారు.

కాపు రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా నాగేంద్రబాబు

నందలూరు, అక్టోబరు 7 ప్రభాతవార్త

కాపు సంక్షేమ రాష్ట్ర అధ్యక్షుడు చెగొండి హరిరామ జోగయ్య యువజన అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ మస్తాన్‌రాయలు సూచన మేరకు అన్నమయ్య జిల్లా నందలూరు వాసి నాగేంద్రబాబును రాష్ట్ర కాపు సంక్షేమ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్నట్లు శుక్రవారం ఉత్తర్వులు జారి చేశారు. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ కాపు బలిజ సోదరుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

19న ర్టా సదస్సును జయప్రదం చేయండి

కడప వైద్య విభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ చేపట్టాలని ఈనెల 19న విజయవాడలో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, అన్వేష్ కరపత్రాలు విడుదల చేశారు. శుక్ర వారం ఉదయం సీఐటీయూ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, అన్వేష్ మాట్లాడుతూ పేదల సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు హక్కులు కల్పించాలని బలవంతపు భూసేకరణ ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సు మేరకు పేదలకు భూ పంపిణీ చేపట్టాలని ఈనెల 19వ తేదీన విజయవాడ ధర్నాచౌక్‌లో పెద్దఎత్తున రాష్ట్ర సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జాతీయ నాయకులు బీవీ రాఘవులు, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు వి.శ్రీనివాసరావు, ఎంఎల్‌సీ లక్ష్మణ్‌రావు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొంటున్నారన్నారు. రాష్ట్ర సదస్సుకు జిల్లాలోని భూ సమస్యలతో ఎదుర్కొనే వారందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

సీఎం పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆర్టీపీపీ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల దీర్ఘకాలిక సమస్య అయిన సంస్థలో విలీనం, రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ కరెంట్ కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీపీపీ కాలనీలోని 1535 యూనిట్ ఆఫీస్ నందు ఆర్టీపీపీ కాంట్రాక్టు కార్మికుల సమావేశాన్ని జేఏసీ ఆధ్వర్యంలో పొట్టిపాటి బాబు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2017లో సీఎం జగన్ చేసిన సుధీర్ఘ పాదయాత్ర్వ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులను వయసు, విద్యార్హతలను పరిగణలోకి తీసుకొని వీలైనంత మందిని రెగ్యులర్ చేస్తానని బహిరంగ సభలలో చెప్పడం జరిగింది. అసెంబ్లీ సాక్షిగా అప్పటి సీఎం చంద్రబాబునాయుడును నిలదీయడం జరిగింది. నేటి ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలు వచ్చినప్పటికీ విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల డిమాండ్ పరిష్కారంలో ఎలాంటి పురోగతి లేదని జేఏసీ ఏర్పాటు చేసుకొని దాని ద్వారా వివిధ రకాల ఆందోళన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. చీఫ్ కోఆర్డినేటర్ దుర్గారావు మాట్లా డుతూ కార్మికుల జీవితాల్లో మార్పులేని కారణంగా కార్మికులు నిరాశ నిస్పృహలతో విధి లేని పరిస్థితుల్లో రోడ్లు ఎక్కాల్సి వస్తోందన్నారు. సమావేశానికి ఉద్యోగ సంఘ నాయకులు, ఏఐటీయూసీ హెచ్ 64 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శివయ్య, 15 35 యూనియన్ నాయకులు రామకృష్ణారెడ్డి, సీఐటీయూ నాయకులు కొండారెడ్డి, జేఆర్ మోహన్, 155 యూనియన్ నాయకులు శ్రీని వాసులు, ఏఐటీయూసీ 64 యూనియన్ నాయకులు గంగాధర్‌లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్, సీపీఎం నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు. ఆర్టీపీపీ రీజనల్ జేఏసీ నాయకులు, అధ్యక్షులు పొట్టిపాటి బాబు, శ్రీనివాసులు, కన్వీనర్ ఎన్.రాము, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, ట్రైనర్లు కార్మిక వర్గం పాల్గొన్నారు.

పేదలకు న్యాయసేవలు అందించడమే లక్ష్యం

ప్రొద్దుటూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుపేద ప్రజల సమస్య లకు న్యాయ సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం అని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడశ్రావణ్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం సాయంత్రం స్థానిక ఆంధ్ర కేసరి రోడ్డులో జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్ ఆధ్వర్యంలో జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్రంలో నిరుపేద ప్రజల సమస్యలు పరిష్కరించుకునేందుకు హైకోర్టుకు వెళ్లే పరిస్థితి లేదన్నారు కనీసం హైకోర్టులో కేసు నమోదు చేయాలంటే సుమారు 25 వేల రూపాయలు అవుతుందన్నారు అదే సుప్రీంకోర్టు లో నమోదు చేయాలంటే లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉందన్నారు కానీ నిరుపేద ప్రజలు న్యాయం కోసం వెళ్లే పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు అలాంటి నిరుపేద ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు జై భీమ్ పార్టీ కార్యాలయం పనిచేస్తుందని వెల్లడించారు. పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న జై భీమ్ పార్టీ కార్యా లయంలో అర్జీలు సమర్పిస్తే న్యాయ సేవలు అందించేందుకు 50 మంది న్యాయ వాదులతో సిద్ధంగా ఉన్నామన్నారు ఉమ్మడి జిల్లాలోని నిరుపేద ప్రజలు సమస్యల పరిష్కారం కోసం న్యాయ సేవలు పొందేందుకు జై భీమ్ భారత్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్, జయచంద్ర, కొండలరావు, సురేష్ ,రాజేష్, సురేష్ ,నరసింహులు ,హర్ష ,కుమార్, శాంతయ్య ,పల్లె శ్రీనివాసులు పాల్గొన్నారు

భూ ఆక్రమణలను అరికట్టాలి

వేంపల్లె, అక్టోబరు 07, ప్రభాతవార్త :

వేంపల్లె మండలం బక్కన్నగారిపల్లెలో భూ ఆక్రమణలు అరికట్టాలని అఖిల పక్ష నేతలు బి.నారాయణ, గుర్రప్ప, సత్తార్, ప్రసాద్, క్రిష్ణ, సుబ్బరాయుడు, అంకన్నతో పాటు పలువురు వామపక్ష ప్రజా సంఘాల నేతలు ఆక్రమిత భూము లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీమయ్య, అతని సోదరులు ఆరు ఎకరాలు ఆక్రమించుకున్నారని అఖిలపక్ష నేతలు తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కడ ఎలాంటి పంటలు లేకుండానే అసైన్‌మెంట్ కమిటిలో రెగ్యులైజేషన్ చేయించుకోవాలని తప్పుడు మార్గంలో ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. జగనన్న కాలనీల పేరుతో ముఖ్య మంత్రి పేదలకు ఇంటి స్థలాలు ఇస్తున్నా బీమయ్య దురుద్దేశపూర్వకంగా ఎక్కువ స్థలంలో ఇంటి నిర్మాణం చేశారని వారు ఆరోపించారు. అధికార పార్టీ నేతలు ప్రోద్బలంతో రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి బీమయ్య ఆక్రమణలకు సహకరిస్తున్నారని అన్నారు. ఆధారాలతో సహా తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డికి వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు. వారంలోపు నివేదిక తెప్పించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కూలిన మట్టిమిద్దె

వేంపల్లె, అక్టోబరు 07, ప్రభాతవార్త :

పట్టణంలోని కాలేజిరోడ్డులో పీర్ల చావిడి వద్ద శుక్రవారం తెల్లవారుజామున మట్టిమిద్దె కూలిపోయింది.రెండు రోజులు గా కురిసిన వర్షాల కారణంగా కాలేజి రోడ్డులో నివాసం ఉండే పి.సాదక్‌బాషా, పి.నూర్ అనే దంపతులకు చెందిన మట్టిమిద్దె ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది. అయితే దంపతులు, పిల్లలు మరో పక్క గదిలో నిర్మిస్తున్న నేపథ్యంలో ఎటు వంటి ప్రాణనష్టం జరగలేదు. మట్టిమిద్దె కూలడంతో ఇంటిలో ఉన్న వస్తువులు అన్నీ పూర్తిగా దెబ్బతిన్నట్లు బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. రూ.2లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

టెన్నీస్ విజేతగా హేమతేజ

కడప క్రైం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

కడప తాలూకా పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న పోలీసు కానిస్టేబుల్ రవి కుమారుడైన హేమ తేజ ఈనెల 2వ తేదీ తిరుపతిలో రాష్ట్రంలోని టెన్నీస్ అకాడమీ లకు సంబంధించి అండర్-10 టెన్నీస్ పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో విజేతగా నిలిచిన హేమ తేజకు రాష్ట్ర మంత్రి శ్రీమతి రోజా బహుమతిని అందజేయడం జరిగింది. శుక్రవారం తాలూకా సీఐ ఉలసయ్య హేమతేజను పోలీసు స్టేషన్‌కు పిలిపించి సన్మానించారు. కార్యక్రమంలో తాలూకా పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

50శాతం రాయితీతో శనగలు పంపిణీ చేయాలి

పులివెందుల, అక్టోబరు 07, ప్రభాతవార్త :

ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో శనగ పంటకు విత్తనాలు అందించాలని భాజపా కిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లా డుతూ ప్రభుత్వ ధర కి ్వంటాకు రూ.6456 కాగా సబ్సిడీతో రూ.1614 పోను రైతుకు రూ.4840 భారం పడుతోందన్నారు. కానీ రైతులు పండించిన శనగలు క్వింటా రూ.4500తో బయట దొరుకుతున్నాయన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ శనగలు తీసుకుంటే రైతుకు రూ.300 నష్టం వాటిల్లు తోందన్నారు. వ్యవసాయ సలహా దారు లు ఉన్నా, అధికారులు ఉన్నా వారికి ఏ మాత్రం అవగాహన లేదా అని ఆయన ప్రశ్నించారు. రాజన్న రాజ్యం.. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి శనగల సబ్సిడీని 25 శాతం నుండి 50శాతం వరకు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతాంగ సమస్యలపై బీజేపీ తరపున పోరాడతామని పేర్కొన్నారు.

ప్రజల మన్ననలు పొందేలా సేవలందించాలి

పులివెందుల రూరల్, అక్టోబరు 07, ప్రభాతవార్త :

ప్రజల మన్ననలు పొందేలా పురపాలిక పాలకవర్గం, అధికారులు సేవలందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సూచించారు. ఇటీవల స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అందుకున్న మున్సి పాలిటీల కమీషనర్లు, ఛైర్మన్లు, మేయర్లు శుక్రవారం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో పాల్గొని అభినందనలు అందుకున్నారు. పులివెందుల మున్సిపాలిటీకి ఇటీవల స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు దక్కింది. దీంతో పులివెందుల ఛైర్మన్ వరప్రసాద్, ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలతో సీఎం మాట్లాడుతూ మరిన్ని అవార్డులు దక్కేలా ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పులివెందుల రూరల్, అక్టోబరు 07, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనీల్ కుమార్‌రెడ్డి సూచించారు. పట్టణ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ వ్యాపార సముదాయాల కాంప్లెక్స్‌ను, రాఘవేంద్ర హాల్ పరిసర ప్రాంతాల్లో నిర్మిస్తున్న మాంసపు దుకాణాల కాంప్లెక్స్‌ను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. కాంప్లెక్స్‌లో దేవర రహదారిని యధా విధిగా కొనసాగించేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్.కొట్టాలపల్లెలో బాదుడే బాదుడు

జమ్మలమడుగు, అక్టోబరు 7, ప్రభాతవార్త:



పెద్దముడియం మండలం ఎన్.కొట్టాలపల్లె గ్రామంలో శుక్రవారం జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని మహిళలు, యువకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రజలపై వేసిన పెను భారాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మన జిల్లా వాసి అయిన సీఎం జగన్ వల్ల జిల్లా అభివృద్ధి చెందుతున్న ప్రజలకు నిరాశ కలిగించడమే కాకుండా భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపాను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. 2023లో జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల కోసం ఉద్యోగస్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ఓటు నమోదు చేసుకొని తెదేపా అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబావురం రమణారెడ్డి, రాయల్ కిరణ్, శ్రీనివాసులురెడ్డి, రామసుబ్బారెడ్డి, ఎల్.వీ సుబ్బారెడ్డి, ఆంజనేయరెడ్డి, నాగేశ్వరరెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రాంరెడ్డి, నడిపి బాషా, పెద్ద బాషా, గౌస్‌బాషా, మౌలాలి, నడిపి మౌలాలి, చిన్న వెంక టేష్, దస్తగిరి, మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ అవినీతిపై నిగ్గు తేల్చండి

కడప వైద్య విభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

మారెఫెడ్ అవినీతిపై నిగ్గు తేల్చాలని సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి చింతంరెడ్డి వెంకట శివారెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శనిగలు, పసుపు, వరి పంట కొనుగోళ్లలో అవినీతి జరిగిందని వైసీపీ సీఎం వ్యవసాయ సలహాదారుడు అంబటి కృష్ణారెడ్డి జరిగిందని ఒప్పుకోవడం వాస్తవమే. క్వింటాళు శనిగలు, పసుపు, వరి పంట చొప్పున గోనెసంచులు పంపిణీలో కోట్లు దండుకొని రైతులకు అన్యాయం చేశారన్నారు. మార్క్‌ఫెడ్ హమాలీల, కూలీల డబ్బులు కూడా కాజేశారన్నారు. ఈ అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.

పంటల ఆకస్మిక తనిఖీ

జమ్మలమడుగు, అక్టోబరు 7, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం నల్లబల్లె రైతు భరోసా కేంద్రంలోని నల్లబల్లె గ్రామం లో సాగు చేసిన పంట నమోదు చేసిన పంట పొలాలను శుక్రవారం ఏడీఏ వెంకట సుబ్బయ్య, మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ గ్రామంలో పంట నమోదు అయిన పొలాలను రాండం గా ఎంపిక చేసి సక్రమంగా పంటను పంట నమోదు చేశారా లేదా అలాగే విస్తీర్ణం సక్రమంగా ఉందా లేదా అనే విషయాలను మండల స్థాయి కమిటీ అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. తహసీల్దారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పంట నమోదు సక్రమంగా జరిగిందా లేదా అని చూసుకోవాలన్నారు. ఈకే వైసీ చేయించుకోవాలన్నారు. పంట నమోదు చేసుకొని ఈకేవైసీ చేయించుకోక పోతే ఈ పథకం వర్తించదన్నారు. గ్రామంలో ప్రతి రైతుకు వాలంటీర్ల ద్వారా మైకుల ద్వారా ఈకేవైసీపీ చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలన్న

ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వ పథకాలు

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

ప్రజల సంక్షేమ కోసమే ప్రభుత్వ ప్రథకాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు బసినికొండ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో నెలకొన్న ప్రజాసమస్యలను అడిగి తెలుసు కొన్నారు. అనంతరం ప్రభుత్వసంక్షేమ పథకాల బుక్‌లెన్‌ను గడప గడపకు తీసు కెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాల ద్వారా లబ్దిచేకూరుతుందన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. హౌసింగ్, పెన్షన్లు, చేయూత లాంటి పథకాల ద్వారా పేదలు లబ్దిపొందు తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్ ఛైర్మెన్ వెంకటాచలపతి, కౌన్సిరల్లు జింకా రాధా, సుగుణ ఆంజినేయులు, వసీం, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, శివయ్య శెట్టి, మేస్త్రీ శ్రీనివాసులు, డిష్ రామక్రిష్ణారెడ్డి, రాజేష్, ఎస్‌ఎ.కరీముల్లా, రఫీ పాల్గొన్నారు.

వైకాపాలో బిసిలకు సముచిత స్థానం

జాతీయ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బిసిలకు సముచిత స్థానం లభించిందని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఏ పార్టీ, ప్రభుత్వంలో లేనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు పెద్దపీట వేశారన్నారు. బిసిల రాజకీయ చైతన్యానికి ఆ రాష్ట్రంలో పర్య టించి తనవంతు కృషిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి బిసిల పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన దానికన్నా 45శాతంకు పైగా రాజకీయ లబ్ది చూకూర్చుతున్నారన్నారు. 2023 జనవరిలో రాష్ట్ర కురబ, కురమ, కురవ ఏడవ వార్షికోత్సవం రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజకీయ ప్రాధాన్యతను వివరిస్తూ కుప్పంనుంచి పర్యటనను ప్రారంభిస్తామన్నారు. పార్లమెంటు సమా వేశాల్లో బిసిబిల్లు, బిసి బడ్జెట్, బిసి రిజర్వేషన్లు ప్రాధాన్యతకై ఢిల్లీ నందు ధర్నా నిర్వహిస్తామన్నారు.

డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

డిఎంఅండ్‌హెచ్‌ఓ, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

పట్టణంలో ప్రజలు డెంగ్యూ, మలేరియా వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ కొండయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలు తెలి పారు. శుక్రవారం కౌన్సిల్‌హాలులో డెంగ్యూ జ్వరం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యసిబ్బంది, మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ వేడిచేసి చల్లార్చిన నీరును తాగాలని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆహార పధార్థాల్లో కూడా తాజాగా ఉండేలా చూడాలన్నారు. కలుషిత నీటిని నివారించి దోమకాటుకు దూరంగా ఉండాలన్నారు. వైద్యసిబ్బంది ఈ వ్యాధుల పట్ల వార్డుల్లో ప్రజలకుఅవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణకు పారిశుద్ధ్యం చర్యలు చేపట్టి,ఉదయం, సాయంత్రం వేలల్లో ఫాగింగ్ విధిగా చేయాలన్నారు. అనంతరం డెంగ్యూ జ్వరం పట్ల అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌ఓ లక్ష్మి, మలేరియా వైద్యులు గఫూర్, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రోజా మంత్రి పదవికి రాజీనామా చేయాలి

టిడిపి పార్లమెంటు నాయకులు ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

టూరిజం శాఖామంత్రి రోజా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని రాజం పేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని టిడిపి కార్యా లయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గుంటూరు జిల్లా బాపట్ల సూర్య లంకలో విద్యార్థుల మృతికి బాధ్యత వహిస్తూ రోజా మంత్రి పదవికి రాజానామా చేయాలన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు గోదావరి పుష్కరాల్లో జరిగిన అపస్రుతిని రాజకీయం చేసి చంద్రబాబునాయుడు రాజీనామా చేయాలని అప్పట్లో రోజా డిమాండ్ చేశా రన్నారు. ఆరోజు ఆమె చెప్పిన మాటలకు విలువ ఇచ్చి నిజాయితీ గా మంత్రి పద విక రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ నవీన్‌చౌదరి, రామచంద్రనాయుడు, రమణ, రెడ్డెప్ప పాల్గొన్నారు.

దోమల నియంత్రణ మన అందరి బాధ్యత

డిఎంఅండ్‌హెచ్‌ఓ కొండయ్య

మదనపల్లెక్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

వ్యాదులను ప్రబలింప చేసే దోమల నియంత్రణ ప్రజల బాధ్యత అంటూ అన్నమయ్య జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఎం ఎం.కొండయ్య తెలిపారు. శుక్రవారం మదన పల్లెలో డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె పరిసర ప్రాంతాల్లో డెంగ్యూ జ్వరాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీంతోపాటు విషజ్వరాలు కూడా ఉండడంతో క్షేత్ర స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. ప్రతి శుక్ర, శనివారాల్లో డ్రైడే పాటించాలని ప్రజలకు సూచించారు. నీటిలోని దోమలు లార్వాలను పెద్దవి కాకుండా మందులను పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ లక్ష్మి, గఫూర్, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల పట్ల కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలి

కలికిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

అంగన్‌వాడీ సెంటర్లకు వచ్చే చిన్నా రుల పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్ ఐసిడిఎస్ సిబ్బందిని దేశిం చారు. శుక్రవారం మర్రికుంటపల్లె పంచాయతీ హరిజనవాడలోని అంగన్‌వాడీ సెంటర్‌ను జడ్పిటిసి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారులకు సర ఫరా చేసే పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్ పరిధిలోని గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం సరఫరాచేసే పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యకర్త ప్రశాంతికుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ ఈఓ బదిలీ

కలికిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

కలికిరి పంచాయితీ ఈఓగా విధులు నిర్వహిస్తున్న బ్రహ్మానందరెడ్డిని డిపుటేషన్‌పై గుర్రంకొండ పంచాయితీ కార్యాలయానికి బదిలీ చేస్తూ జిల్లాఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వాల్మీకిపురం పంచాయితీ ఈఓగా విదులు నిర్వహిస్తున్న ఉదయ్‌కుమార్‌ను కలికిరి పంచాయితీ ఈఓగా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జాతీయస్థాయిలో మిట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలలో బిటెక్ చివరి సంవత్సరం, మూడవ సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. విజయనగరం జిల్లాలోని సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇస్రో, శ్రీహరికోట వారి ఆద్వర్యంలో జరిగిన జాతీయస్థాయి టెక్నికల్ ఫెస్ట్‌లో కళాశాల విద్యార్థులు ప్రథమ, తృతీయ బహుమతులు పొందినట్లు ఆయన తెలిపారు. చివరి సంవత్సరం చదువుతున్న ఫైజాన్, టాంజిల్ రజా, ఇలియాజ్‌లు బహుళ ప్రయోజన స్పేయర్, మూడవ సంవత్సరం చదువుతున్న మణికంఠ, దినేష్, వినయ్, కిషోర్, చిన్నారావుల బహుళప్రయోజన వేరుశెనగ పంటలో అంతర్ కృషి పరికరంకు ఈ బహుమతులు లభించాయని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను ఆంజేశారని తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాదిపతి డాక్టర్ ముప్పా లక్ష్మణరావు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు:ఎస్ఐ

చిట్వేలి, అక్టోబరు 7 ప్రభాతవార్త

చిట్వేలి నూతన ఎస్ఐగా విధుల్లో చేరిన సుభాష్ చంద్రబోస్ శుక్రవారం పాత్రికేయులతో మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి సామరస్యంతో ఉండాలని కక్షలు వీడాలని కోరారు. మట్కా, జూదం, పాన్ మసాలా, నాటు సారా, ఎర్రచందనం రవాణా వంటి చట్ట వ్యతిరక అంశాలకు పత్రిఒక్కరు దూరంగా ఉండాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. స్కూటర్లు, ఆటోలు నిలుపుదల ట్రాఫిక్‌కి అంతరాయం కాకూడదని, వాహనదారులు ప్రధాన రహదారినే కాక, సింగనమల వీధి, బ్రాహ్మణ వీధులను కూడ సమయానుకూలంగా ఉపయోగించుకోవాలని తద్వారా ట్రాఫిక్ సమస్య నిరోధించవచ్చునన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేనిదే వాహనాలు నడపరాదని అన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వివాహ వయస్సు లేనిదే ఆడపిల్లలకు వివాహాలు చేయ కూడదని అన్నారు. దిశ యాప్‌ను ప్రతిఒక్కరు తమ మొబైల్‌లో కలిగి ఉండాలని ఆపదలో అందరికి ఉయోగపడుతుందని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగినా పోలీసు వారికి ఫిర్యాదు చేసి సత్వరమే పరిష్కారం పొందాలని ఎస్ఐ సుభాష్ చంద్ర తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

రాయచోటి, అక్టోబర్ 7ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి పుట్టిన రోజు సందర్భంగా ఆయన ఆర్థిక సౌజన్యంతో రాయచోటి బస్టాండ్‌లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మదనపల్లి రోడ్డు మార్గంలో ఎంఎస్ఆర్ నగర్‌లో భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాగార్జునాచారి మాట్లాడుతూ పేదవారికి సాయం చేయడం తన కర్తవ్యమన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూమని అన్ని దానాల కాన్న అన్నదానం మిన్న కావడంతో తాను పేదవారికి ఆకలి తీర్చడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ మాట్లాడుతూ సేవకు మారుపేరు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అని మా లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, అలాగే శుక్రవారం కూడా మా మాజీ అధ్యక్షులు మట్లి సర్పంచ్ లయన్ నాగార్జునాచారి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు సహాయం చేసే అకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరమని తెలిపారు. శుక్రవారం పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న సోమారపు నాగార్జునాచారి నా తరపున, మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులందరి తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానని తెలిపారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

వీరబల్లి, అక్టోబర్ 7ప్రభాతవార్త:

మండలంలో మట్లి పంచాయతీ సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి తన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం బ్రెడ్లు, పండ్లు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా తన సచివాలయ కార్యాలయంలో ఆయన సిబ్బందితో పుట్టినరోజు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సచివాలయ సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సిబ్బంది, గ్రామస్తులు, అభిమానులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, విఆర్‌డిఎస్ ఛైర్మెన్ సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుకాల పూజలు

రాయచోటి టౌన్, అక్టోబర్ 7ప్రభాతవార్త:

రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయ, ఆలయ కార్య నిర్వహణాధికారి డి.వి. రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధానర్చకులు శంకరయ్య స్వాములు వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు, కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు, నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాహుకాల పూజల విశిష్టత గురించి భక్తులు తెలియ జేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

కడప కార్పొరేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

నిరాశ్రయులను, అనాథలను, అభాగ్యులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని వైకాపా యువ నాయ కులు వీరబల్లి సునీల్‌రెడ్డి అన్నారు. కడప నగరంలోని సంధ్య కూడలి, రైల్వేస్టేషన్, రాజీవ్ మార్గ్‌లోని యాచకులకు భోజనం ప్యాకెట్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ తన వంతు సహాయం పేదలకు, అనాథలకు చేస్తున్నట్లు తెలిపారు.

దొంగకు దేహశుద్ధి - పోలీసులకు అప్పగింత

మదనపల్లెక్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

సెంట్రింగ్ పనుల కోసం ఉంచిన రేకులను అపహరించుకొని వెలుతున్న ఓ యువకుడ్ని స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఈ సంఘటన మదనపల్లె పట్టణంలో శుక్రవారం జరిగింది. పట్టణంలోని చంద్రాకాలనీకి చెందిన హరిక్రిష్ణ, పవన్‌లు స్నేహితులు వీరితో పాటు మరో యువకుడు కలసి బసినికొండలోని నిమ్మనపల్లె రోడ్డులో భవన నిర్మాణ పనుల వద్ద సెంట్రింగ్ పనుల కోసం ఉంచిన రేకులను ఎవరూలేని సమయంలో అపహరించుకొని వెలుతుండగా స్థానికులు గుర్తించి పట్టుకునే ప్రయత్నం చేశారు. దీంతో హరిక్రిష్ణ పట్టుబడగా, మిగిలిన ఇద్దరూ పరారయ్యారు. హరిక్రిష్ణకు స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. రెండవ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని హరిక్రిష్ణ ను స్టేషన్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సింగల్ విండో కార్యాలయం ప్రారంభానికి సిద్ధం

తంబళ్లపల్లె, అక్టోబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం నడిబొడ్డున సింగల్ విండో కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. దశాబ్దాలుగా తంబళ్లపల్లెలో సింగిల్ విండో కార్యాలయం లేక స్థానిక రైతులు, వ్యాపారస్థులు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి నూతన నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరుకు సహకరించారు. కార్యాలయం శరవేగంగా నిర్మాణం జరగడానికి సింగల్ విండో ఛైర్మన్ భార్గవ్‌రెడ్డి, మాజీ విండో డైరెక్టర్ నరేందర్‌రెడ్డిలు సహకరించారు. తంబళ్లపల్లెలో సింగల్ విండో కార్యాలయం ప్రారంభమైతే స్థానిక రైతులకు పంట రుణాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, వ్యవసాయ పనిముట్లతో పాటు చిరు వ్యాపారులకు రుణాలు, బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీతో రుణాలు, స్థానిక రైతులకు, వాపారులకు అందుబాటులోకి రానున్నది. భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకి విండో ఛైర్మన్, డైరెక్టర్లు, ఎంపీపీ అనసూయ,మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, సర్పంచ్‌లు నీలూ మైనుద్దీన్, శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు కరీం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మల్లయ్య కొండ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

కోసువారిపల్లెలో విద్యార్థులకు కంటి పరీక్షలు

తంబళ్లపల్లె, అక్టోబరు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాలలోని విద్యార్థులకు కంటి వైద్య చికిత్సలు నిర్వహించినట్లు ఎంపీహెచ్‌ఈవో వెంకటరమణ తెలిపారు. ఉదయం కోసువారిపల్లె డాక్టర్ నిరంజన్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు శుభ్రత పాటించి కంటి చూపు లోపాలు రాకుండా ఏ విటమిన్‌కు సంబంధించి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, కోడిగుడ్లు విధిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలని రోజూ స్నానం చేసి శుభ్రమైన బట్టలు వేసుకోవాలన్నారు. భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. జ్వరాలు వస్తే స్థాని కంగా వైద్యశాలలో ముందస్తు చికిత్సలు చేయించుకోవాలన్నారు. వైద్య శిబిరంలో పీఎం ఓఓ రెడ్డప్పరెడ్డి, ఏఎన్‌ఎం నిర్మల, హెచ్‌ఏ గంగయ్య, ఆశా కార్యకర్తలు, రామలక్ష్మి, అలీమా, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైస్తవ యూత్ మీటింగ్‌పై దాడి అమానుషం

– మరియాపురం విచారణ గురువు బిరుసు రాజా

కడప వైద్య విభాగం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

మధ్యప్రదేశ్‌లోని ఖండ్వా అనే ప్రాంతంలో ఈనెల 3వ తేదీ క్రైస్తవ యూత్ మీటింగ్‌పై దాడి చేయడం అమానుషమని మరియాపురం విచారణ గురువు బిరుసు రాజా అన్నారు. కడప కథోలిక డయాసిస్ ఆధ్వర్యంలో మతోన్మాధ శక్తుల దాడికి వ్యతిరేకంగా యువకులు బ్లాక్ డేగా పరిగణిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ బిరుసు రాజా మాట్లాడుతూ రోజు, రోజుకు మత చాందస వాదం పెరిగి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని చెప్పారు. భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య దేశమని చెప్పారు. ఈ దేశంలో ప్రార్థన చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఆ హక్కును అడ్డుకునే ప్రయత్నం చేయడం నేరమని చెప్పారు. సెక్యులరిజం వర్ధిల్లాలని యువత పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మతోన్మాద శక్తుల చర్యలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా పరిగణించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఫాదర్ చంద్ర, యువకులు థామస్, అఖిల్, ప్రశాంత్, నూతన్, రాజేష్, కరుణాకర్, అవినాష్ పాల్గొన్నారు.

హోంగార్డుకు ఒక రోజు వేతనం సాయం

కడప క్రైం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

కడప ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన హోంగార్డు ఈ.స్వామిదాసు (హెచ్‌జీ-127)కు తోటి హోం గార్డులు అండగా నిలిచారు. జిల్లాలోని హోం గార్డులందరూ ఒక రోజు వేతనం కలిపి రూ.4,11,090 సాయం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం చెక్కును జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా అందజేశారు. సాటి హోంగార్డుకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన హోంగార్డులను జిల్లా ఎస్పీ అన్బురాజన్ అభి నందించారు. కార్యక్రమంలో ఆర్ఐ సోమశేఖర్‌నాయక్, హోంగార్డుల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.

బంగారు చైన్ చోరీ పోలీసులకు ఫిర్యాదు

కలికిరి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

మండలంలోని మేడికుర్తి పంచాయితీ కొమ్మెపల్లె గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున వృద్ధురాలు శాంతమ్మ(60) మెడలోని 35గ్రాముల బంగారు చైన్‌ను దుండగులు లాక్కొని పరారైన సంఘటన జరిగింది. వివరాలిలా వున్నాయి. శాంతమ్మ ఉదయం 5గంటల సమయంలో పాడిఆవుల షెడ్డువద్దకు వెళ్ళి తాళం తీస్తుండగా ఆమె వెనకవైపు నుంచి ఆమెమెడలోని చైన్‌ను లాక్కొని పరారయ్యాడు. దీంతో బాధితురాలు ఎస్ఐ లోకేష్‌రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ లోకేష్‌రెడ్డి తన సిబ్బందితో సందర్శించి చోరీకి సంబంధించిన విషయాలపై ఆరా తీస్తూ దర్యాప్తు చేస్తున్నారు.

నీటి సౌకర్యం కోసం నూతన బోర్లు ఏర్పాటు

పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

పిటిఎం మండలానికి చెందిన టి.సదుం గ్రామ పంచాయతీలోని పెద్ద బొంగుపల్లె, ఎర్రబల్లి కొటారిఇండ్లుల్లో శుక్రవారం ప్రజలకు తాగునీటి సౌకర్యార్థంగా నూతన బోర్లు ఏర్పాటుచేసి పనులు చేపట్టడంతో నీరు పుష్కలంగా పడ్డాయి. దీంతో ఆ గ్రామానికి నీటి కరువు తీరినట్లేనని ప్రజలు చెప్పుకొచ్చారు. నూతనంగా పేదలకు మంజూరైన జగనన్న కాలనీ నిర్మాణం కోసం, ప్రజలకు తాగునీటి సౌకర్యం కోసం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో ఈ బోర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్, ఉప సర్పంచ్ మధుకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ శారదా,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఓఎస్‌సీని నమోదు చేయాలి

కడప 'ఎడ్యుకేషన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:

జిల్లాలోని బడిబయట పిల్లలందరినీ వెంటనే పాఠశాలలో నమోదు చేయాలని కడప ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కడప మండలం వనరుల కేంద్రంలో కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ ఆధ్వర్యంలో సీఆర్‌పీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని యాజమాన్యాలలో చదువుతున్న విద్యార్థులు తరగతి గదిలో ఆన్‌లైన్‌లో ఒక సంఖ్య ఉండే విధంగా చూసుకోవా లని పాఠశాల యాజమాన్యాలకు, కరస్పాండెంట్లకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఏ విద్యార్థి అయినా ఒక పాఠశాలలో చదువుతూ మరొక పాఠశాలలో ఆన్‌లైన్‌లో ఉన్నట్లయితే వారిని వెంటనే విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకు వచ్చి సమస్యను వెంటనే సీఆర్‌పీల ద్వారా పరిష్కరించాలని ఆదేశించారు. ఎవరైనా విద్యార్థి పాఠశాల నుంచి వెళ్లిపోయే సమయంలో విద్యార్థులను ఆన్‌లైన్ నుంచి తొలగించేటప్పుడు తప్పనిసరిగా ఆన్‌లైన్ తీసి ఆప్షన్ మాత్రమే ఉపయోగించాలని డ్రాపౌట్ ఆప్షన్‌ను ఉపయోగించరాదని ఆదేశించారు. ఒక పాఠశాల విద్యార్థి వి

మండల అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే మేడా

ఒంటిమిట్టఅక్టోబర్7ప్రభాతవార్త:

మండలంలోని అధికారులు, ప్రజా ప్రతి నిదులు మండల అభివృద్ధికి కృషి చేయాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్ర వారం ఎంపిపి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన మండల ర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన సమస్యలు పరిష్కారం ఆయ్యాయాఆని ఆడిగి తెలుసుకున్నరు. సభ్యులు ఆడిగిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కారించా లన్నారు. పలు సమస్యలపై ఆధికారులతో, ప్రజాప్రతినిదులతో చర్చించి వెంటనే ఆసమస్యలను పరిష్కారిం చాలని ఆన్ని శాఖ ఆధికారులను ఆదేశించారు. సమావేశంలో గోల్లపల్లి సర్ప ంచ్, పెన్నపేరూరుఎంపిటిసిలు కోంతసేపు వాదనలు చేసుకున్నారు. ఆంతకుముందు ఆన్ని శాఖ ఆధికారులు తాము చేసిన ఆభివృద్ధి పనులగురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్‌లు ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, సింగ్‌ల్‌విండో ఆధ్యక్షుడు ప్రభాకర్‌రాజు,ఎంపిడిఓ కుమార రంగయ్య, తహ సిల్దార్ శ్రీనివాసులరెడ్డి, మండల కోఆప్షన్‌మెంబర్ రఫీ,సర్పంచ్‌లు లక్ష్మి నారా యణరెడ్డి, శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శివనారాయణ,రామలక్ష్మమ్మ స్వర్ణలత, నాగమ్మ, లక్ష్మినరసమ్మ, బాదుల్లాబి, సెక్రటరీ చెన్నకేశంరెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

కోల్పోతూ మానసికంగా కుమిలిపోవడం విధితమే అన్నారు. కావున ప్రతి ఒక్కరూ హనీట్రాప్, లోన్ యాప్‌ల మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, హనీట్రాప్ ఉచ్చులో పడకుండా ఉండుటకు కొన్ని సూచనలు పాటించాలని, సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులను పరిచయం చేసుకోవద్దని, సైబర్ నేరగాళ్ళు మీ వీడియోను రికార్డ్ చేసే అవకాశాలున్నాయన్నారు. కావున సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా కోవిడ్ లో మృతిచెందిన వారి కుటుంబాలకు డబ్బులు సహాయం చేయాలంటూ సోషల్ మీడియా ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారి పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల లోన్ యాప్‌ల ద్వారా రుణం పొందిన అనేక మంది బలవన్మరణాలకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని, అటువంటి లోన్ యాప్‌లకు కూడా దూరంగా ఉంటూ జాగ్రత్త వహించాలని బద్వేలు పట్టణంలో పలు చోట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా పోలీసు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా అత్యవసర సమయంలో పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని, ప్రజలకు రక్షణ కల్పించే విధంగా పోలీసులు ఎప్పటికీ అందుబాటులో ఉంటారని వారు తెలిపారు.

రాజంపేట రూరల్ పరిధిలో లక్ష్యం మేరకు సభ్యత్వం

రాజంపేట అర్బన్, అక్టోబరు 7

ప్రభాతవార్త

చవనవారిపల్లెలో సభ్యత్వ నమోదు చేయిస్తున్న టిడిపి గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య

మండలంలోని గ్రామీణ ప్రాం తంలో తెలుగుదేశంపార్టీ అధిష్టానం ఆదేశించిన లక్ష్యం ప్రకారం సభ్యత్వ నమోదు చేయిస్తున్నట్లు పార్టీ మం డల గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండ లంలోని చవనవారిపల్లెలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వ హించారు. గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛం దంగా ముందుకు వస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నేత చవన సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వానరానికి మానవత్వంతో... మానవత అంత్యక్రియలు!!

చిట్వేలి, అక్టోబరు 7 ప్రభాతవార్త

ఎదుటివానికి ప్రమాదం జరిగితే మన కందుకులే.?? అని చూసి చూడనట్లు వ్యవహ రించే మనుషులున్న ఈ రోజుల్లో ప్రమాదంలో ప్రాణాలు విడిచిన ఓ వానరానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకొన్నారు. వివరా ల్లోకి వెళితే శుక్రవారం ఉదయం చిట్వేలి నూతన బస్టాండు సమీపంలో ప్రమాదంలో ప్రాణాలు విడి చిన వానరానికి మండల మానవతా సేవా సంస్థ బాధ్యులు మునిరావు అంతిమ సంస్కారాలు నిర్వహించి అందరితో శభాష్ అనిపించుకున్నారు. మూగజీవులపై దయార్థ హృదయం కలిగి ఉండాలని వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని కోరా రు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నరసింహులు సహాయం అందించారు.

ముగిసిన సంబరాలు

ధనలక్ష్మీ అలంకారంలో శ్రీవాసవిమాత



చిట్వేలి, అక్టోబరు 7 ప్రభాతవార్త

చిట్వేలి అమ్మవారిశాల పరిధిలో నిర్వహించిన దసరా సంబరాలు శుక్రవా రంతో ముగిశాయి. మండల ఆర్యవైశ్యులు ఉదయం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించి ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఆర్యవైశ్య పెద్దలు, యువత, పిల్లలు వయోభేదాన్ని మరచి వసంతాల కార్యక్రమంలో రంగులు పులుముకుంటూ పాటలకు నాట్యాలు చేస్తూ సంతోషంలో మునిగిపోయారు. శ్రీవాసవి అమ్మవారికి రాత్రి ధనలక్ష్మీ అలంకారం, ఊంజల్‌సేవ నిర్వహించారు. కామిశెట్టి సుమన్, మంచికంటి మురళి కుటుంబ సభ్యులు ఉభయదాతలుగా నిలిచారు. ఆర్యవై శ్యులు సంయుక్తంగా కార్యక్రమాలను జయప్రదం చేయడంపై ఆలయ కమిటి సభ్యులు, పెద్దలు సుబ్రమణ్యం, సత్యం, సదానందం, సంతోష్, నాగేశ్వరరావు, దోర్నాదుల చంద్ర తదతరులు సంతోషం వ్యక్తం చేశారు.

మొల్ల ఆనవాళ్ళు భద్రపరచాలి

విద్వాన్ డా॥ హనుమంతరావు

బద్వేలు, అక్టోబరు 07 ప్రభాతవార్త :

రచయిత గణేష్‌ను సన్మానిస్తున్న డా॥ హనుమంతరావు.

మహా కవయిత్రి మొల్లమాంబ తెలుగుజాతికి మిగిల్చిపోయిన ఆనవాళ్ళను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు అన్నారు. శుక్రవారం పీఠం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మొల్ల జన్మస్థలంలోని గోపవరంలో ఉన్న ఆమె స్మృతి చిహ్నాలు కాలగర్భంలోకి చేరుకున్నాయన్నారు. తెలుగు సాహితీ వినీలాకాశంలో ధృవతారగా వెలుగొందిన మొల్ల జ్ఞాపకాలు కనుమరుగు కావడం సాహితీ అభిమానులను తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. రచయిత గణేష్ మాట్లాడుతూ మొల్ల నివసించిన గోపవరంలోని నీలకంఠ మల్లేశ్వర ఆలయం, రామాయణం రాసిన బండ, నివసించిన గృహం, స్నానం చేసిన సరస్సు శిథిలావస్థకు చేరాయన్నారు. ప్రభుత్వం వాటిని బాగు చేయాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. రచయిత గణేష్‌ను మొల్ల సాహితీ పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్వతి, పట్టాభిరామరాజు, ప్రశాంత్, జమీర్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గరికపాటి చిరంజీవిపై వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

ఉమ్మడి జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు మాదాసు నరసింహా

చిట్వేలి, అక్టోబరు 7 ప్రభాతవార్త

వేద ప్రవచనాలు చేస్తూ ప్రజలను మంచి మార్గంలో నడిపించే గరికపాటి నరసింహారావు సినీ హీరోగానేకాక పలు సేవా ఆర్యక్రమాలను చేపడుతూ పెద్దఎత్తున ప్రజాభిమానం గల మెగాస్టార్ చిరంజీవిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు మాదాసు నరసింహా శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మెగాస్టార్ కుటుంబ సభ్యులు ఎదుగుదలను ఓర్వలేక నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం గరికపాటికి సబబు కాదని తక్షణమే క్షమాపణ అడగాలని, ఇలాంటి చర్యలు పునరావృతం అయితే తన అభిమానులు చూస్తూ ఊరుకోరని మాదాసు హెచ్చరించారు.

విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు కుటుంబాలకు అండగా జిల్లా పోలీసుశాఖ

- పోలీసు సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆత్మీయ సమావేశం

- జిల్లా ఎస్పీ అన్బురాజన్ భరోసా

విద్యార్థినికి ప్రశంసా పత్రం, నగదు ప్రోత్సాహం అందజేస్తున్న ఎస్పీ

కడప క్రైం, అక్టోబరు 7, ప్రభాతవార్త:

విధి నిర్వహణలో అనారోగ్య కారణాలతో, ప్రమాద వశాత్తు మరణించిన సిబ్బంది కుటుంబాలకు జిల్లా పోలీసుశాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ భరోసా ఇచ్చారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారంలో భాగంగా పోలీసు సంక్షేమ దినోత్సవం సందర్భంగా స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్సు హాలులో ఆయా పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పోలీసుశాఖకు అంకిత భావంతో సేవలందిస్తూ అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. ఆయా సిబ్బంది కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టి సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుతున్నామని ఎస్పీ వివరించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని పోలీసు సంక్షేమ వైద్యశాల, ఫార్మసీ, రాయితీ ధరల్లో నిత్యావసరాలు అందించే కల్పతరు పోలీసు స్టోర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కార మార్గాలు చూపుతామని హామీ ఇచ్చారు. విద్యలో రాణించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది పిల్లలకు నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, డీపీవో ఏవో జ్యోతి, ఆర్ఐలు మహబూబ్‌బాషా, జార్జ్, సోమశేఖర్ నాయక్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, డీపీవో సిబ్బంది, బాధిత పోలీసు కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందిన సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సమస్యల పరిష్కారంలో సచివాలయ వ్యవస్థ కీలకం : కలెక్టర్ గిరీషా పిఎస్

రామాపురం, అక్టోబర్

7ప్రభాతవార్త:

గ్రామ వార్డు సమస్యల పరిష్కారంలో గ్రామ సచివాలయ వ్యవస్థ కీలకమని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారి పల్లి గ్రామ సచివాలయం హసనాపురం గ్రామ సచివాలయంను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవె మ్ంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, ఎస్ఎల్ఏ గడువులోగా ప్రజా సమస్యల కాలనీల పనులను తదితర వాటిపై పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు ప్రజల సమస్యలను సిబ్బంది గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గర్భిణీ మహిళలకు రక్తహీనత లేకుండా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గర్భవతులకు అందుతుందా లేదా అని చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపైన ఉందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ముటేషన్ రైతు భరోసాలో ఈకేవైసి పైన రైతులను అడిగి తెలుసకున్నారు. ప్రజల నుండి సచివాలయ సిబ్బంది పనితీరుపై గ్రామస్తులను సానుకూలంగా చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట తహశీల్దార్ సత్యానందం, ఎంపిడివో హైదరవల్లి, ఎంఈవో రామకృష్ణుడు, ఏవో నాగమణి , ఎపిఎం రెడ్డెమ్మ, హౌసింగ్ ఏఈ ప్రసాద్, మండల ఇంజనీరు చంద్రబోబుల్‌రెడ్డి, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నాగమణి, ఓబులమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

బద్వేలు రూరల్, అక్టోబరు 07

ప్రభాతవార్త :

మండల పరిధిలోని నక్కలగండి సమీపంలో గల శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సౌదరి వెంకటసుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం వేకువజాము నుండే అమ్మవారికి అభిషేకం, హోమం తదితర కార్యక్రమా లు నిర్వహించి, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి పాలాభిషేకంతో పాటు హో మాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మెన్ సౌదరి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అమ్మవారి కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వకేట్ డి.ఎ.కృష్ణ, మేనేజర్ ఆరిఫ్ బాష, రవి శంకర్ మరియు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మూగజీవం మృతి

బద్వేలు రూరల్, అక్టోబరు 07

ప్రభాతవార్త :

మండల పరిధిలోని కోనసముద్రం పంచాయతీ ఎల్లుగారిపల్లె గ్రామానికి చెందిన చల్లా బాలస్వామి వ్యవసాయ ఎద్దు విద్యుద్ఘాతంతో మృతిచెందడంతో దు:ఖంలో మునిగిపోయారు. వివరాలలోకి వెళితే ... బాలస్వామి అనే రైతు పొలంలో కాడి దున్నే ఎద్దును మేత కోసం వదలగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో అక్కడ ఉన్న విద్యుత్ తీగె తగిలి మరణించిందని, దీంతో రైతుకు పొలానికి సంబంధించి కాడెద్దు మరణించడంతో బోరున విలపించారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలియజేశారు. విద్యుత్ అధికారులు కూడా స్పందించి న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలియజేసినట్లు సమాచారం.

మతి స్థిమితం లేనివారిని ఆదుకుంటాం

- అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న హెడ్ కానిస్టేబుల్ శేఖర్, బస్టాండ్ వద్ద మానసిక రోగులతో మాట్లాడుతున్న హెడ్ కానిస్టేబుల్ శేఖర్.

బద్వేలు అర్బన్, అక్టోబరు 07 ప్రభాతవార్త :

బద్వేలు ప్రాంతంలో రోడ్లపై తిరుగుతున్న మతి స్థిమితం లేనివారిని ఆదుకుంటామని అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం బద్వేలు పట్ట ణంలో గత కొంత కాలంగా మతి స్థిమితం లేక పట్టణంలోని పలు వీధులలో తిరుగుతున్నటువంటి మానసిక రోగులను ఆదరించడానికి బద్వేలు ప్రాంతంలో తిరుగుతున్న మతి స్థిమితం లేనివారిని గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మనోబంధు ఫౌండేషన్ వారి సంయుక్త సహకారం తో రైజింగ్‌సన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ పిడతల రవి కుమార్ స్థానిక ప్రజలు కొందరు మానసిక దివ్యాంగులను ఆదరించడానికి ముందుకొచ్చా రు. బద్వేలు సీఐ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, నరసింహులు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న టువంటి మానసిక రోగులను మనోబంధు ఫౌండేషన్ అంబులెన్స్‌లో కడప రిమ్స్ కు పంపించడం జరిగింది. రిమ్స్‌లో వారికి వైద్య చికిత్సలు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తారన్నారు. అలాగే వైజాగ్‌లోని మెంటర్ హాస్పిటల్ నందు ఉచితంగా చికిత్స నిర్వహించి, తిరిగి వారి కుటుంబంలో సాధారణ వ్యక్తులుగా చేరుస్తామని మనోబంధు ఫౌండేషన్ ఫౌండర్ శ్రీరామకృష్ణ రాజు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఆర్‌డి ఛైర్మెన్ శివారెడ్డి, బిసిడ ీఎల్ సంస్థ అధ్యక్షులు విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది

- ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య

బద్వేలు అర్బన్, అక్టోబరు 07

ప్రభాతవార్త :

ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.రమణయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు.

జిల్లా విద్యా శాఖ, జిల్లా పరిషత్ అధికారులు అందించిన అవార్డుతో తన బాధ్య త మరింత పెరిగిందని చెన్నకేశంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణ య్య పేర్కొన్నారు. శుక్రవారం చెన్నకేశంపల్లి ఉన్నత పాఠశాలలో అక్టోబరు 5న అంతర్జా తీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు పొందిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎ.వి.రమణయ్యను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పి.సుబ్ర హ్మణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ సిబ్బంది వారిని సన్మా నించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ అంత ర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తనను ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి జిల్లా అధికారులు అవార్డుతో సన్మానించడం ఆనం దంగా ఉందన్నారు. ఈ అవార్డుకు ఎంపిక చేయడం శుభ పరిణామం అన్నారు. తమ పాఠశాల ఉపాధ్యాయుల కృషి, సహకారం కూడా తనకు అవార్డు రావడా నికి దోహదపడిందన్నారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరి మాదన విజయకుమార్ మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావం, చిత్తశుద్ధి, సమయపాలన కలిగిన తమ ప్రధానోపాధ్యాయుడు ఎ.వి.రమణయ్యకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం తమ పాఠశాలకే గర్వ కారణం అన్నారు. పాఠశాలలో మంచి ఫలితాలు సాధిం చడంలోను, ఐఐటి, నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ సాధనలోను ప్రధానోపాధ్యాయిని పాత్ర ప్రశంసనీయమన్నారు. సౌమ్యుడిగా, వివాదరహితు డిగా, మృధు స్వభావిగా పేరుపొందిన ఎ.వి.రమణయ్య భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పెంచలయ్య, గంగయ్య, సుబ్బారావు, వరలక్ష్మీ, గౌస్ బాష, సురేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోడూరు సచివాలయం తనిఖీ చేసిన జెసి

రైల్వేకోడూరు, అక్టోబరు 7

ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని సచివాలయం-1, 4ను అన్న మయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ షమీమ్ అస్సారియా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించారు. విధుల పట్ల ఎవరైనా అలసత్వం చేస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని ముఖ్యంగా కోడూరు సచివాలయం-1 నందు కొంతమంది ప్లానింగ్ విషయంలో కమీషన్‌ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ విషయం కొంతమంది తమ దృష్టికి తెచ్చారని, అదే విషయాన్ని బహిరంగంగా తెలిపితే శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని అన్నారు. అదేవిధంగా అనంతరాజుపేట పంచాయతి రెండో గ్రామ సచివాలయంలో పంచాయతి సెక్రటరి ఒటిఎస్‌కు నగదు తెప్పించుకొని హౌసింగ్ డాక్యుమెంట్స్ ఇవ్వకుండా సెక్రటరి వేధిస్తున్నారని నారాయణరాజుపో డు గ్రామానికి చెందిన దళితులు జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నో నెలలుగా తమ డాక్యుమెంట్స్ తమకు ఇవ్వమంటే కల్లిబొల్లి మాటలతో మభ్యపెడుతున్నారని, దీనిపై తహశిల్దారుకు, ఎంపిడిఒకు ఫిర్యాదు చేసినా ఆ సెక్రటరి నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్థులు జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే డాక్యుమెంట్స్ బాధితులకు ఇప్పించే చర్యలు తీసుకోవాలని రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, సర్పంచ్ శివయ్యతో పాటు తహశిల్దారు రామో హన్, ఎంపిడిఒ నాగార్జున, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాండవ్య నదిలో ఇసుకరీచ్ వద్దు

ఎమ్మెల్యే మేడాను కోరినా రెడ్డివారిపల్లె గ్రామస్థులు

మాండవ్య నదిలో ఇసుక తవ్వకాలు వద్దంటూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రెడ్డివారిపల్లె గ్రామస్థులు

రాజంపేట అర్బన్, అక్టోబరు 7 ప్రభాతవార్త

వీరబల్లె మండలం తాటికుంటపల్లె పంచాయతి పరిధిలోని పాపిరెడ్డిపల్లె, రెడ్డివారిపల్లె గ్రామాల సమీపంలో మాండవ్య నదిలో ఇసుకరీచ్ వద్దని గ్రామస్థులు శుక్రవారం ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే నివాసానికి వచ్చిన గ్రామస్థులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఇసుకరీచ్ సమీపంలోనే 30 పైబడి బోర్లు నదిలో ఏర్పాటు చేసుకొని పొలాలు సాగు చేసుకొంటున్నామన్నారు. ఇసుకరీచ్ ఏర్పాటు చేస్తే ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరుపుతారని దీనివల్ల తమ పొలాలతో పాటు బోర్లలో నీరు కూడ రాదని ఎమ్మెల్యేకు వివరించారు. దీనివల్ల మూడు గ్రామాల ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోవాల్సిన పరిస్థితి ఉంటుందని వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. బోర్లు ఉన్న పరిసరాల్లో 25 మీటర్లు ఇసుక తవ్వకాలు జరిపేందుకు నిబంధనలు అంగీకరించవన్నారు. ఎవ్వరికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామి ఇచ్చారు.

ఎమ్మార్పీఎస్ చిన్నమండెం మండల కో-కన్వీనర్‌గా వెంకటరమణ

చిన్నమండెం, అక్టోబర్ 7

ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ రాయచోటి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మనోహర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చిన్న మండెం మండల కన్వీనర్ దిబ్బల ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ అవగాహన సమా వేశంలో రాయచోటి రూరల్ కన్వీనర్ ఆనంద్ మాదిగ, చిన్నమండెం మండలం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ చిన్న మండెం మండల కోకన్వీనర్‌గా తూర్పుపల్లె హరిజనవాడకు చెందిన వండాడి వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి సమస్యలను ధీటుగా ఎదుర్కొవాలని ఎమ్మార్పీఎస్ చిన్నమండెం మండల కన్వీనర్ దిబ్బల ఆంజనేయులు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్‌కు విద్యావంతులైన యువత నాయకత్వం వహించేలా చర్యలు ఉంటాయని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండకింద మనోహర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వండాడి ఎమ్మార్పీఎస్ నాయకులు గంగులయ్య, వెంకటరమణ, రామచంద్ర, వెంకటరమణ, రామాంజులు, సురేంద్ర, రమణ, వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను పరిశీలించిన డిఈవో

చిన్నమండెం, అక్టోబర్ 7ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ ఫెస్‌లో మంజూరైన నాడు-నేడు పనులను శుక్ర వారం అన్నమయ్య జిల్లా డిఈవో రాఘవ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డు లను తనిఖీ చేశారు. పనుల నిర్వహణపై ప్రధానోపాధ్యాయుడు జయచంద్రకు పలు సూచనలు చేశారు. పనుల్లో అలసత్వం లేకుండా నాణ్యతగా పనులు నిర్వ హించాలన్నారు. నిర్మాణాలలో ఉపయోగించు మెటీరియల్ నాణ్యతగా ఉం డాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శివనాయక్, సిఆర్పీలు

ఆల్ ఇండియా స్థాయి పోటీలలో శ్రీసాయి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

రాయచోటి టౌన్, అక్టోబర్

7ప్రభాతవార్త:

రాయచోటి మాసాపేట శ్రీసాయి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు చెన్నైలో జరి గిన ఆల్ ఇండియా స్థాయి పోటీలలో శ్రీసాయి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ హెడ్మాస్టర్, యుఎన్‌వో వైస్ ప్రెసిడెంట్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నై నగరంలో సెప్టెంబర్ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఐక్యరాజ